Regd No. N. 45
M. 3813

ప్రకటనలకు

గోలకొండపత్రిక

ప్రకటనలకు

103288

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౩ } హైద్రాబాదు - దక్కన్ ౨౪ బహిమన్ ౧౩౪౭ ఫ.
శా.శ. ౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర మార్గశిర బ॥ ౧౦ సోమవారము { సంచిక ౯౪

హిందూ వితంతూద్వాహ చట్టము

శ్రీ ప్రభువుగారి అంగీకారము ప్రకటింపబడుట

హైదరాబాదు డిసెం ౨౬

శ్రీ శ్రీ. పండిత కేశవరావుగారిచే కొన్ని సంవత్సరముల పూర్వము మన శాసనసభలో ప్రతిపాదింపబడిన హిందూ వితంతూద్వాహ బిల్లు చట్టము ౧౩౪౭ ఫ. అజారు ౧౬ వ తేదివాడు మహోన్నత శ్రీ నిజాం ప్రభువుగారి అంగీకారమునుబడసి చట్టరూపమును దాల్చినది. ఈచట్టము ౧౩౪౭ ఫ. బహమన్ ౧౩ వ తేదివాటి (సంపుటము ౭౫ సంఖ్య ౧౧) జరీదాలో ప్రకటింపబడినది. చట్టము దిగువ విధముగా గలదు —

హిందూ వితంతువుల పునర్వివాహమున కధికారమొసగు చట్టము అచరణలోనికి తేబడుట న్యాయమని తోచుట నవఅజ్ఞయగుచున్నది —

క్లుప్త నామము, ఆచరణ తేదీ, వ్యాప్త ప్రదేశము

సూత్రము ౧ ఈచట్టము "హిందూ వితంతూద్వాహ శాసనము" అని సంబోధింపబడవచ్చును మరియు జరీదాలో ప్రకటింపబడిన తేదీనుండి నిజాం రాష్ట్రమంతటను ఆచరణలో నుండును

హిందూ వితంతువు పునర్వివాహము మరియు ఆమె సంతతియొక్క వారసత్వము

సూత్రము ౨ ధర్మశాస్త్ర నిర్వచన మెందు కు వ్యతిరేకముగా చేయబడినను, లేక ఏదేని వ్యతిరేకాచార ముండినను ప్రతి హిందూవితంతువునకు ధర్మశాస్త్ర నియమానుసారము — ఆమె మొదటి వివాహమే యైన పక్షమున — వివాహము చేసుకొనుటకు వీలుగల ప్రతి హిందువుతోను వివాహము చేసికొనుట కధికారము కలదు ఇట్టి వివాహమును చేయించుట న్యాయముగా భావింపబడును మరియు వీరికి జనించుసంతతికి ధర్మశాస్త్ర ప్రకారము పునర్భర పుత్రునికి సిద్ధించు వారసత్వము లభించును

వితంతు పునర్వివాహ తంతు మొదలగువాని సంపూర్తి

సూత్రము ౩ వివాహముకాని హిందూ స్త్రీ వివాహ సంపూర్తికి యేవాక్యములను వచించవలెనో తంతు లేక నిర్ణీత నియమ సంపూర్తి యగునో, ఆ వాక్యములనే వాడిన యెడల హిందూ వితంతూ వివాహతంతు నిర్ణీత నియమ సంపూర్తి యగుటకు సరిపోవును. ఇట్టివాక్యములు గల తంతు, నియమములు వితంతువునకు వర్తించవను కారణముచేత యే వివాహమును అన్యాయమని నిర్ణయింపబడదు

కాని యేవర్గమందైన ఆచారము ననుసరించి ఇతర పద్ధతులపై ఇట్టి వివాహము నెరవేరునని భావింపబడుచో అట్టి ఆచారములపై ఈ సూత్రమునందలి ఆజ్ఞలు యెట్టిమార్పును గలిగించలేవు

పదహారేండ్లకంటె తక్కువ యీడుగల వితంతువు పునర్వివాహము చేసుకొనజాలదు

సూత్రము ౪ ఈ చట్టమునందు దుదహరింపబడినట్టి యే ఆజ్ఞయైన యుండినను పదహారేండ్లకంటె తక్కువ యీడుగల యేవితంతువును పునర్వివాహము చేసుకొనజాలదు ఆమె సంరక్షకుడును (ఒకవేళ యెవరైన నున్నచో) ఆమె వివాహము చేయించుట కధికారముండదు

వివరణ ఈ సూత్రముకొరకు, పదహారేండ్లు దాటిన వితంతువు యుక్తవయస్కురాలని భావింపబడును

మరణించిన పతి ఆస్తిలో వితంతువు హక్కులు రహితమగుట

సూత్రము ౫ వితంతువు పునర్వివాహము వలన ఆమెకు ధర్మశాస్త్ర నియమానుసారము వితంతువుగా సంక్రమించిన యెడల నాటికి గల యే హక్కు లయిన రహితమైపోవును మరియు ఇతర శాస్త్రీయ వారసులు, ఆమె చనిపోయినపుడు మరణించి యున్నట్లు వారసులగు

హైదరాబాదు డిసెం ౨౬

అఖిలాంధ్ర కధకుల సమ్మేళనము

హైద్రాబాద డిస ౨౬

౪౫ ఫిబ్రవరి ౧౯౩౮ తేదులలో అఖిలాంధ్ర ద్వితీయ సమ్మేళనము సుప్రసిద్ధకవులును కథకులును అగు శ్రీ తల్లావఝల శివశంకరశాస్త్రి గారి అధ్యక్షత క్రింద శ్రీకృష్ణదేవరాయ భాషానిలయమునందు సమావేశమగును. కథలను కథకులు ౨౫ జనవరి ౧౯౩౮ తారీఖు నాటికి నిలయమునకు పంపగలందులకు కార్యదర్శి వ్రాయుచున్నారు

వ్యక్తి స్వాతంత్ర్యమును రక్షించుకొనవలెను

బాలికలకు లిన్లిత్గో ప్రభ్వి హితవు

కలకత్తా డిసెం ౨౨

"గ్రంధపఠనముతో బాటు మీరు మీ వ్యక్తి స్వాతంత్ర్యమును రక్షించుకొనవలెను జీవనోపాధికి పాటుబడుటతో బాటు మీరు సాధ్యమైనంతవరకు సంఘ సేవ చేయుచుండవలెను. బీదలకు, ఆపదలలో చిక్కియున్నవారికి మీరు తోడ్పడుచుండవలెను" అని నేడు రాజ ప్రతినిధిపత్ని కలకత్తా బ్రహ్మసమాజ బాలికలకు హితవొసగుచు నుడివిరి

పాఠశాల నిర్వాహకులు లిన్లిత్గోసతికి పంచముబొట్టుపెట్టి, పట్టుచీర కుంకుమభరిణ, గాజులు బహు సమర్పించుకొనిరి

బస్సు ప్రమాదము

ముగ్గురు ప్రయాణికులు మరణించిరి.

రాజమండ్రి డిసెం ౨౨

నిన్న సాయంకాలము అలమూరునుండి రాజమండ్రి వచ్చుచున్న మోటారుబస్సు అకస్మికముగా తాపేశ్వరమువద్ద కాలువలో పడిపోవుటచే అందున్న ముగ్గురు ప్రయాణికులు మరణించిరి బస్సులో ౧౨ గురు ప్రయాణికు లుండిరి. ఇందు నలుగురు విచారింపబడుచున్న ఖైదీలు. ఇద్దరు ఖైదీలను చేతులకు సంకెళ్లువేసి బస్సు సీటులకు కట్టివైచిరనియు, వీరిద్దరు ప్రమాదమునందు చనిపోయిరనియు తెలియుచున్నది. చనిపోయిన ముగ్గురిలో ఒక కాపాల బాలుడు గలడు. గాయములతో బయటపడినమిగతవారు మండపేట ఆస్పత్రియందు చేర్చబడిరి

మరో ఆస్తి వారసులగుదురు. కాని యేవర్గమందైన ఆచారానుసారము పునర్వివాహమువలన వితంతువుహక్కులు రహితము గాకుండెడి పక్షమున ఈసూత్రము కలుగజాలదు

రెండవఆస్తిలో వితంతువు హక్కుల సంక్రమణ

సూత్రము ౬ సూత్రము ౫ లో వివరించినట్టి స్థితిలో తప్పకక్కినప్పుడు యే వితంతువు పునర్వివాహము గావించుకొనుటవలన ఇతరత్ర సంక్రమించిన ఆస్తియందలి హక్కులను మరియు ఇట్టిహక్కు దియు రహితపరుపజాలదు ప్రతి వితంతువునకును ద్వితీయ భర్త ఆస్తియొక్క వారసత్వమునందు ఆమె మొదటివివాహము జరిగినపక్షమున నెట్టి హక్కులు సంక్రమించుచుండెడివో అట్టివేయుండును

ప్రభుత్వపు వాస్తవిక రూపము

ద్వంద్వప్రభుత్వ పెనుభూతము

డా. ఖారేగారి యుపన్యాసము

పూనా డిస ౨౩

"రాష్ట్రీయ స్వపరిపాలన మొసగబడి అనుభవమందు గలదనుకొనబడి ప్రతి రాష్ట్రమునందిక ను ద్వంద్వప్రభుత్వము విచ్ఛిన్నమై గాగలదు" అని



మధ్యరాష్ట్ర ప్రధానామాత్యులగు డా. ఖారేగారు షణవారాయందు పన్యసించుచు నుడివిరి. ప్రధానామాత్యుల గౌరవించుటకేర్పరచబడిన యీ బహిరంగసభకు శ్రీశంకర వుదేవుగారు అధ్యక్షులుగా యుండిరి

"ఒకవేళ ద్వంద్వప్రభుత్వ మంతమొందిన రాష్ట్రములందు దాని పెనుభూతము ప్రభుత్వముల నావరించి సంపూర్ణాధికారము బడసియున్నది. కాంగ్రెసు మంత్రులు యెన్నికల సమయమందు చేసినవాగ్దానములను వీలగునంత త్వరలో అమలుపరచుటకు ప్రయత్నించుచున్నను శాసన ఆనామకాంత, నిబంధనల తీవ్రవిమర్శనల కొంతవర కడ్డుపడుచున్నవి ఇంతేగాక శాసనానుసారము గవర్నరుల ప్రత్యేకాధికారములు వ్యక్తిత్వనిర్ణయములు, విచక్షణాధికారమను మూడు పర్వతములుగలవు వెలుపల వీరిని బోలిన కమ్యూనిస్టుల, కార్మికవాదుల, కిసాను ప్రభృతుల తీవ్రవిమర్శనలు అడుగడుగునకు కల"వని డాక్టరుగారు పలికిరి

కాంగ్రెసువారు పదవులు స్వీకరించిన పరిస్థితులు, వీరికిగల సంకుచితాధికారములు ప్రజలెరింగియు తక్షణమే అన్నివిధములగు సౌకర్యములు సమకూర్చుటకు వీరు కాంగ్రెసు మంత్రులనుండి ఆశించు టసమంజసమనియు వీరనుకొనుచున్నంత త్వరలో అవి నెరవేరజాలకుండుట దుఃఖావహమనియు నుడివిరి

కాంగ్రెసు మంత్రులకు వారిబాధ్యతలు సంపూర్ణముగా తెలియుననియు, శక్తికొలదివాని నిర్వహించుటకు ప్రయత్నించుచున్నారనియు, ఆదివరకే కంటకావృతమైన మార్గమును మరింత శిలామయము చేయగూడదనియు కాంగ్రెసు స్వరాజ్యసముపమును విరమించుకొనలేదనియు, మార్గములు పద్ధతులు మార్చబడిన ను ఆదర్శము మాత్రము మరేయనియు, చిరసంకల్పముతో ప్రయత్నించిన విజయము సమకూరితీరుననియు దాని సాఫల్యతకై ప్రజలందరు దీక్షబూనవలయుననియు హెచ్చరించిరి

దేవుగారు ప్రజలన దరిని మంత్రులవిశ్వసించి వారికి తగురీతిగా ప్రోత్సాహ మొసగిన ఎన్ని యో సౌకర్యములు కలుగునని నుడివిరి

ఒక సూచన

ఈక్రిందివ్యాసములు, విషయము ప్రకటించుటకు వీలులేదని మా విలేఖరులకు తెలుపుటకు చింతిల్లు చున్నాము —

"గోలకొండ గోష్టి" అ ... "... ..." "... ..." ... "భాషా కథాన క్రమము"

— సంపాదకుడు

యువకులందరు సమరమునకు సిద్ధము కావలయును

(గోలకొండ విలేఖరి)

బెంగుళూరు డిసెం ౨౪

సెంట్రల్ కాలేజి దినోత్సవమున అధ్యక్షతవహించుట కాహ్వానింపబడిన మదరాసు ప్రధానామాత్యులగు ఆనరబిల్ సి రాజగోపాలాచారిగారు నిన్న యుదటికివచ్చిసిరి స్టేషనుయందు అధికారులు అనధికారులేగాక దివాన్ మిర్జా యిస్మాయిల్ గారు ఆచార్యులవారికి స్వాగతమొసగిరి బెంగుళూరు పురపాలకాధ్యక్షులగు సుబ్బరాయచెట్టిగారు వీరిని పుష్పమాలాలంకృతులనొనర్చిరి ఆచారిగారు ప్రభుత్వాతిథులుగా కుమారపార్కునకు దివాన్ గారితో మోటారులో వెళ్లిరి.

కొంత విశ్రాంతిబడసి వీరు యూనివర్సిటీయేటు కాలేజికివెళ్లి అచ్చట విద్యార్థులను దేశసేవకు కావలసినంత త్యాగ మొనర్చుటకు సిద్ధముగానుండుటకై హెచ్చరించిరి ఇంతేగాక అధ్యయనము పూర్తి అయిన విద్యార్థులందరు దేశమునందు చెలరేగుచున్న స్వాతంత్ర సమరములో దూకవలయుననియు, యుద్ధ లాక్షేపించిన యువకులందరు వారిసావములు నలంకరించి నేడు యువకులైనను రేపు నాగరకులు కాగలిగి కోటనే నాయకత్వము వహించుట ముఖ్యకర్తవ్యమని విద్యార్థుల ప్రబోధించిరి

రాజకీయములగురించి ఆచార్యులవారుపదేశించుచు విద్యార్థులు రాజకీయములందు సహనశీలురై, పట్టుదల గలవారై యుండవలయుననియు, వీరు రాజకీయమునందు తమ ప్రవర్తన, తెలివితేటలు, చాకచక్యములు వృథా పరచవలదనియు, క్రమపద్ధతు అవలంబించు టత్యవసరమని హితవొసగిరి

"అహింసా సిద్ధాంతము ఆచరలోనుంచుడు"

మదరాసు ప్రధాని ఆదేశము

(గోలకొండ విలేఖరి)

బెంగుళూరు డిసెం ౨౩,

"భారతదేశము తరతరములనుండి ప్రపంచమునకు మార్గదర్శకముగా నున్నది ఈ ఆచారమును మీరు సంరక్షించవలెను అనుమానములన్నిటిని వదలి దౌర్జన్యరాహిత్య సిద్ధాంతములను విశ్వసించుడు" అనిమదరాసు ప్రధాని శ్రీ రాజగోపాలాచారిగారు బెంగుళూరు కళాశాల విద్యార్థులకు ఆదేశించిరి

"దేశస్వాతంత్ర్య పోరాటమునందు పోరాడు సమయము మీకు కలుగును కాన మీరిప్పటినుండియే వివేకమును, ఉచితజ్ఞతను లోకజ్ఞానమును ఆర్జించుచు నయమబద్ధులై యుండుట మితమును ఆచరించుట మీ కలవరచుకొనవలెను" అని రాజాజీ నుడివిరి

హాంగ్చౌలో

షాంఘాయి డిస ౨౫

జపానుసైనికులు హాంగ్చౌనగరమందలి పెద్దద్వారముబడగొట్టి నగరమున ప్రవేశించినటుల జపానువార్తలు తెలుపుచున్నవి రాత్రితసాంతము పర్వతప్రాంతములు దాటి యొక జపానుసైన్యము ఆ ప్రాంతమును ఆక్రమించుకొనినవి మరి రెండుగంటలు నగరమున శక్తివంచన ఈశాన్యదిశయ నాయాప్రదేశము ఆక్రమించుకొనవి

స్వాతంత్ర్యమపేక్షించి సంస్థానమునందు బాధ్యతాయుత ప్రభుత్వము స్థాపించుట

ప్రభుభక్తికి ప్రతికూలముగా జాలదు

ప్రజాభిప్రాయ ప్రాముఖ్యత

డా. పట్టాభిగారి గంభీరోపన్యాసము

(గోలకొండ విలేఖరి)

బెంగుళూరు(టపా)

అఖిలభారత సంస్థాన ప్రజా మహాసభాధ్యక్షులగు డా. భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు మహాసభ కార్యదర్శులగు బలవంతరాయి మెహతా, కె వంగల్ రాయిరెడ్డిగారలతో ౨౦ డిసెంబరు తేదిన కోలారునకు వచ్చిరి ప్రజలు వీరికి ఘనముగు స్వాగత మొసగిరి

స్థానిక కాంగ్రెసు సంఘపు యాజమాన్యమున చంగల్ రాయిరెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమైన బహిరంగసభయందు పట్టాభిగారు ప్రజల నుద్బోధించిరి స్థానిక కాంగ్రెసు సంఘ అధ్యక్షులగు టి శ్రీనివాసచారిగారు దేశాభ్యుదయమునకు పట్టాభిగారు సలిపిన అమూల్యసేవల ప్రశంసించుచు వారికి స్వాగతపత్ర మర్పించిరి

పట్టాభిగారు భారత దేశమునందు సంస్థానాధీశులకుగల ప్రాముఖ్యత, వారిని నావరించియున్న పరిస్థితుల వివరీకరించుచు, వీరు తమ సంస్థానములందు ప్రజాభిప్రాయానుసారము పరిపాలనమునందు మార్పులు కలిగించుటకు బ్రిటిషుప్రభుత్వముతో జరిగిన షరతులవలన యేర్పడిన అస్వాతంత్రమును విశదపరచుచు కాంగ్రెసు మైసూరు సంస్థానప్రజలకు అమూల్యసేవ సలపుచున్నదనియు, దీనివలన సంస్థానాధీశునితో వలయుసత్సంబంధములు బడయుటకు కృషి సలుపుటయేగాక సంస్థానమునకు చెందగల యేజన్సీలకు ప్రతికూలముగా ఆందోళనము చేయబడునని పలికిరి మైసూరు శాసనసభపై ముచ్చటించుచు శాసనసభయందు యెన్నుకోబడిన సభ్యులు ౭౦ రు మాత్రమే గలరనియు, వీరల్పసంఖ్యాకులనియు ప్రభుత్వ సభ్యులు ౩౦ రు యోగ్య నియమిత సభ్యులు ౫౦ గలరనియు, ప్రతినిధి సభయందు అనధికారు లధిక సంఖ్యలోనున్నను అధికార రహితముగా గలదనియు, అది ప్రాతినిధ్యముగల సంస్థమాత్రమనియు, ఉత్తరదేశమందలి సంస్థానములకన్న దక్షిణదేశ సంస్థానములన్నియు చాలావరకు అభివృద్ధికరముగా గలదనియు, ప్రక్క రాష్ట్రమగు మదరాసులో కాంగ్రెసువారు ప్రజలకు అనేక సౌకర్యములు సమకూర్చుటవలననే మైసూరునందట్టి సౌకర్యములు బడయుటకు కాంగ్రెసువారు ప్రయత్నించుచున్నారనియు సాదృశ్యముగా పలికిరి

"నేడు సంస్థానమునందు జరుగుచున్న సంచలనము మద్భుతమైన సంస్థానాధిపునికిగాని, సంస్థానాభ్యుదయమునకుగాని ప్రతికూలముగా లేదనుట నిర్వివాదాంశము. మైసూరు ప్రజలకు ప్రభుసేవ ప్రభుభక్తి తప్ప మరోకఅంశము వారియందు మచ్చుకైనను లేదనవచ్చును. సంస్థానమునందు ప్రజలు బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకు జరుపుచున్నప్రయత్నము లామహోద్యములకు ప్రతికూలములుగావు నేటి మహారాజాగారి సహృదయతలు, సత్పరిపాలనము, వారి నిష్పక్ష ప్రజాభ్యుదయ సంస్థానము సోదర సంస్థానాధిపులకు మార్గదర్శియని వివరించుటకు గర్వించుచున్నాము. ప్రజలకోరిక ననుసరించి మహారాజాగారు బాధ్యతాయుత ప్రభుత్వము ప్రసాదించిన సంస్థానములకేగాదు బ్రిటిషు హిందూదేశమందలి రాష్ట్రములకు సహితము ఆదర్శప్రాయము గలుగగలరని" పట్టాభిగారు నుడివిరి

ఆ మన్న ఫెడరేషన్ విషయముపై ముచ్చటించుచు ప్రజాభిప్రాయము గ్రహించకనే సంస్థానము ఫెడరేషనులో చేరరని హైద్రాబాదునందు సర్ అక్బరు హైదరీగారు పలికిన పలుకులను ప్రజలకు వివరించుచు ఇద్దరు ప్రజల ప్రబోధించిరి

శాసనోల్లంఘన శిక్షలు

ప్రభుత్వోద్యోగముల నరికట్టజాలవు

మదరాసు డిసెం ౨౩

మదరాసు ప్రచురణశాఖ మంత్రి యిట్లు ప్రకటించిరి,—

సహాయ నిరాకరణమునందుగాని, శాసనోల్లంఘనోద్యమమునందుగాని శిక్షింపబడినవారికి ప్రభుత్వోద్యోగములందుగల అనర్హత అరోపించు అంశ మికముండదని మదరాసు ప్రభుత్వమువారు ఉత్తరువులొసగియున్నారు.

మద్యపాన నిషేధము పాట్నాలో

పాట్నా డిస ౨౫

ప్రభుత్వమునందు ఆబ్కారీ శాఖామాత్యులగు జోగిలాలు చౌదరిగారు మదరాసు ప్రాంతమునందలి సేలంజిల్లాలో జరుగుచున్న మద్యపాన ఉద్యమమును అభ్యసించుటకు వెళ్లగలరు

నిరుద్యోగ నివారణ భారతప్రభుత్వ విధానము

ఢిల్లి డిసెం ౨౩

భారత విద్యావంతులలో ప్రబలుచున్న నిరుద్యోగులను నివారించుటకై సంకల్పించుకొని భారత ప్రభుత్వమువారు అవలంబించవలసిన విధానములనుగూర్చి రాష్ట్రీయ ప్రభుత్వములు వారితో ఉత్తర ప్రత్యుత్తరములను జరుపుచున్నారు ప్రస్తుతము ప్రభుత్వోద్యోగములకొరకు దేశమువిద్యార్థులు పట్టభద్రులైన ఉద్యోగములు లభించనందున నిరాశాపూరితులగుచున్నారు అసమయమున వయస్సు యెక్కువగానుండుటచే వృత్తివిద్యలను నేర్చుకొనగలిగియున్నారు కావున ప్రవేశపరీక్షయందు కృతార్థులు కాగానే ప్రభుత్వోద్యోగులుగా నుండుటకు... కాదాయని పరీక్షించబడును. ఈ శిక్షయందు అభినిరోజ్యా విద్య చాకచక్యము, ఆరోగ్యము పరిశీలించుచు ఇట్లు చేయుటవలన ప్రభుత్వోద్యోగములకు కావలసినవారు నిర్ణయింపబడిన విద్యార్థులు తప్ప మిగిలిన వారుగా నుండుటచే వృత్తి విద్యల నభ్యసించి ఇతర జీవనోపాధులను కల్పించుకొనుటకు వీలుగానుండును. రాష్ట్రీయ ప్రభుత్వాభిప్రాయములు చేరినతరువాత భారత ప్రభుత్వము తుదినిర్ణయము గావించును

సభాధ్యక్షులుగు రెడ్డిగారు మైసూరు... అందజేయబడిన నోటును ప్రత్యుత్తరముగా తక్షణమే మేజస్ట్రేటుగారికి ప్రజల పంపగజేయుడునని ఎలుకను సభ చాలించిరి

పట్టాభిగారు పరివారయుక్తముగా చిక్కబళ్లాపురము, దొడ్డబళ్లాపురమునకు వెళ్లి

మిద్నపూరు జిల్లాలో "మానవ వ్యాఘ్రాలు"

తోడేళ్లు సాకిన మానవ శిశువులు

కమలా, అమలాల అద్భుత చరిత్ర

(బిషప్. హెచ్. పకెన్‌హాం వాల్షు)

౧

బెంగాలులో మిద్నపూరు అనేది ఒక చిన్న పట్టణం, మిద్నపూరుజిల్లాకు ముఖ్యస్థానం. మిద్నపూరుకు పైరుతిమూలగ ౪౦ మైళ్ల దూరములో చీమ చొరరాని దట్టమైన ఒక మహారణ్యం వుంది. ఆ అరణ్యంలో సాలవృక్షాలు అమితంగా వున్నవి. ఏనుగ కాళ్లలాగా మదించివుండే ఈ మద్దిచెట్ల మొదళ్లకు పెనవేసుకొని పెరిగిన తీగలు లతలు వాలికలు చాచుకొని, మబ్బులకేసి చూస్తుంటవి. తీగలు విపరీతంగా పెనగిపోవటంవల్ల చెట్టుకుచెట్టు తెర కట్టినట్టు, గోడపెట్టినట్టు మనిషిని చొరనీయని ఆటంక పెట్టుతుంది.

దీనితోడు, కంటకాన్వితమైన పొదలు, గుట్టలు తెగబలిసి భూమినంతా ఆక్రమించటంచాత ఎద్దుబండ్లకే కాదు, కాలినడకకుకూడ సరైన బాటలు లేక ప్రదేశమంతా దుర్గమంగా వుంటుంది.

మిద్నపూరు యస్ పి జి మిషనుకు క్రైస్తవ పురోహితుడు రివరెండు జె ఏ యల్ సింగు ఈ దుర్గమారణ్యంలో "సంతాల్స్, కోరాస్, లోధాజ్, మహాతాస్, గొలాస్, ఉరియాస్, కొల్సు" అనే అటవికజాతులవారు అనాగరికులు నివసిస్తూవుంటారని విని, వారిని క్రైస్తవమతంలోకి కలుపుకుందామనే వుద్దేశంతో ఎన్నోమార్లు అడవిలోకి వెళ్లి వస్తూండేవాడు సింగుగారు.

అరణ్యంలో ప్రయాణం చేసేటప్పుడెల్లాసింగుగారు రెండు ఎద్దుల బండ్లను తీసికొని వెళ్ళేవారు, ఒకబండిలో సరుకు, సామగ్రి, [illegible]

[illegible]

అందుచేత ఆ మానవవ్యాఘ్రాన్ని ఏవిధంగానైనా హతమార్చకపోతే అవూరే విడిచిపెట్టి వెళ్లక తప్పదని ఆగ్రామస్థులంతా సింగుగారితో చెప్పుకున్నారు.

చీకటిపడంగానే సింగుగారు ఆగ్రామస్థులు చెప్పినప్రదేశానికి వెళ్లి చూచారు కాని ఏమీ కన్పించలేదు. అందుచేత ఆసమీపంలో ఒక పెద్దచెట్టుమీద ఒకమంచె తయారుచేయించారు [illegible]

[illegible]

ప్రాచీన సంప్రదాయములను త్రెంచుకొనలేము

జనసామాన్య సారస్వతమును జమచేసి రక్షించవలెను

అఖిల భారత ప్రాచ్య మహా సభాధ్యక్షుని ఉపన్యాసము

తిరువేంద్రము డిసెం (టప్పా)

"కళా సంపదలను, లిఖిత ప్రాచీన గ్రంథములను, పల్లెపాటలను సంపాదించి ఒకచోట చేర్చవలసిన పనియు, (ప్రాచీన) పండితుని అవిస్మరణీయ పరంపరాగత విజ్ఞానమును సంరక్షించుటకు వీలగువిధమున ప్రాచీనాధునాతన విజ్ఞానములను సమ్మేళనమొనర్చి ఆ పండితుని అనుభంతిక ప్రకృతి సంప్రదాయములను అధునిక పాండిత్యమున కుపకరించునట్లుపయోగించుకొనవలసిన పనియు—ఇంకను ఎంతయో మిగిలియున్నది," అని తిరువాన్కూరు మహారాజాగారు అఖిలభారత ప్రాచ్య మహాసభయొక్క౯వ సమావేశముయొక్క ప్రారంభోత్సవమును జరుపుచు ముందు కర్తవ్యమును సూచించిరి.

"ఇట్లు ప్రాచీన గ్రంథములను పరిశోధించుట ఎంత ముఖ్యమైనదో మన ప్రాచీనుల కళను భావమును ప్రజాసామాన్యమందు వెల్లడించి, ప్రాచీన యూరపీయ విజ్ఞాన గ్రంథములను, వాటిని అపేక్షించుచున్న వారిలసంఖ్య అంతకంతకు హెచ్చుచున్నకాలమందు, చౌకగలభించునట్టి అందమైన అక్షరములో, సిద్ధము చేసి అమ్మిన పండితులచేతను గ్రంథప్రచురణకర్తల చేతను చేయబడినట్టి సేవవలె ప్రాచ్యగ్రంథములను చేయుటయు అంత ముఖ్యమైనది. అన్నివిధములను మేము క్రొత్తగా ప్రారంభింపబడనున్న తిరువాన్కూరు విద్యాపీఠమునందు పని ప్రారంభించదలచియున్నాము. ఈ విద్యాపీఠము మన దేశీయ విజ్ఞానకళలందు ఉత్తమమైనదానిని సంరక్షించుటకేగాక, దానినంతయు నిజమైన జాతీయ విజ్ఞానమును సృష్టించుటలో వినియోగించుటకును ఉత్సుకమైయున్నది"

తుదకు మహారాజాగారు, "భారతీయ విజ్ఞానము చూపుటకు నానా ప్రకారముగ నందున సాధారణముగా హ్యవేల్ భారతదేశముయొక్క ఏకత్వలక్షణముకంటె నానాప్రకారత్వమునే ఎక్కువగా తలచుచుండిరని చెప్పిన మాట సత్యము. కాని ఒక ప్రసిద్ధ చరిత్ర ఎందిరుడు చెప్పినట్లు అసంఖ్యాకములైన కుల వర్ణ, భాషా, వేష, సంప్రదాయ భేదముల నన్నిటిని ఏకత్వము మించియేయున్నది. ఆ ఏకత్వమునే జ్ఞాపకముంచుకొని, దానిని పరిపూర్ణము చేయుటకై ఈ మహాసభవారు ప్రయత్నింతురని నేను నమ్ముచున్నాను"

అధ్యక్షోపన్యాసము

అధ్యక్షులగు యఫ్. డబ్ల్యు థామస్ (సి ఐ ఇ (ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాపీఠమందు బోడన్ సంస్కృతాచార్యుడు) గారు తమ అధ్యక్షోపన్యాసమందు ఏలపాటలను జమచేయవలసిన అవసరముమగూర్చి ఇట్లు చెప్పిరి "హిందీ రాజస్థానిగేయ సారస్వతమును జమచేయు పనిని హరప్రసాదశాస్త్రిగారు ప్రారంభించియుండిరి. ఆపనిని భారతదేశమందు అనేకప్రాంతములలో స్థానికగేయములతో నింపుడు పత్రికలపాలై అన్వయించి, అనంతముగ పెంచుట కవకాశమున్నట్లు కనపడుచున్నది. ఈ భారము క్రొత్తవాటినిగూడ, సంపాదించి క్రమముగ ప్రాంతమందు ఏర్పాటైన కొన్ని నిదర్శనార్థ గ్రంథాలయములలో సంరక్షించవలెనని నా అభిప్రాయము. కాని నిజమైన జనసామాన్య గేయములు జనులచే పాడబడుచు ఒకవిధమైన జీవము కలిగియుండుటయేగాక, ప్రాత భాషను ప్రాత సంబంధములను కలిగియుండును గనుక, వాటినివేరి ప్రత్యేకముగ సంరక్షించుచు యేర్పాట్లుచేయుట అవసరము. ఇదికూడ కమిటీలును, సమాజములును ఐకమత్యముతో చేయదగినపనియే"

వాస్తు శిల్ప గ్రహములను గూర్చి థామస్ గారు ఈసూచనచేసిరి "వాస్తుశిల్పమును, విగ్రహశిల్పమును పురాతన వస్తు పరిశోధనక్రిందికి వచ్చును. వర్ణచిత్రమును గురించియు అదేమాట కొంతవరకు చెల్లును. వాటినిగూర్చి నేను ఒక్క సూచన చేయుటకు సాహసించెదను. వర్ణచిత్రములందు మనము శాఖలనుస్థానికపద్ధతి భేదములను హిందూ—మొగలాయివర్ణచిత్రములందేగాక, అంతకుపూర్వపు భారతదేశీయ కళలోను గుర్తించు దశకువచ్చినాము. ఇక భారతీయవిజ్ఞానవ్యాప్తి ప్రదేశములసంగతి వదలుచును కాని ఇపుడింకను నొక్కి చెప్పవలసినదేమన, వర్ణచిత్రము, హిందూ నాగరికత యొక్క సామాన్యలక్షణముగా హిందూ మతము వ్యాపించిన ప్రదేశమంతటను ఆచరణలో నుండియుండవలెను. ఏ చారిత్రక ప్రదేశమందైనను దాని గుర్తులు కనిపించవచ్చును"

ప్రాచీన విజ్ఞానపరిశోధన అవసరమును గుర్తించుచు థామస్ గారిట్లనిరి "మనము ప్రాచీనాభిప్రాయ పాశములను ఎంతవదలించుకొన్నను, ముఖ్యముగా యువకులు సంపూర్ణాధునాతన జీవితమును గడుపుటకు ఎంతప్రయత్నించినను, మన మానసిక సాంఘిక శక్తికు ఆధారమైన అభిప్రాయ సంచయమును, ఆచార సంచయమును పరంపరా ప్రాప్తము లైనవగుటచే త్రోసివేయజాలము. పూర్వకాలమునుండి సంప్రదాయ పరంపరగా వన సాధారణ జీవితమందు నాటుకొని ప్రకృతియైన మతాదర్శములను కళాభావములను వాటిగూర్చిన పాక్షిక రచనలను, స్వలింగజీవశక్తిగలవైనా యున్నవిమర్శ వాటిని సుస్పష్టముగా మార్చుడు. క్రొత్త వ్యాఖ్యానములతో వాటికి క్రొత్తజీవము వచ్చును. వాటికి సమానమైన ఇతరములు వచ్చిస్థానమాక్రమించినగాని అవి ప్రాతపడవు. అయినను పండితవిమర్శ వలనను గాము దానిలను ఒక బుద్ధిమూలమేర్పడి దానినుండి క్రమముగ ప్రజాభిప్రాయములందును, భావముల దును మార్పు ఉదయించును"

— —

సికిందరాబాదులో

ఆంధ్ర జనసంఘము అవసరము

—

పాదు నగరములో జరిగిన ఆంధ్ర మహాసభ తరువాత, స్థానిక ప్రముఖులగు దేవేంద్రగుప్త, శాలువేరు రామయ్య, యం వి రత్నంగారలు సికిందరాబాదు నగరమునందు ఆంధ్ర జనసంఘమును స్థాపించుటకు ప్రయత్నించిరి. కాని ఎక్కువమంది అభిరుచి గైకొనని కారణమున సంఘము స్వరూపమును దాల్చలేక పోయినది.

ఈ సంవత్సరము శ్రీ రామయ్యగారు, వాసుదేవ మొదల్యారుగారలు స్థాయిసంఘ సభ్యులుగా యెన్నుకొనబడినారు. వీరు ఈ సంవత్సరము ఆంధ్రజనసంఘమును స్థాపించుటకు కృషి గావించెదరనియు, నగరాంధులు అభిమానము చూపెదరనియు నమ్ముచున్నాను.

సింగం సత్యనారాయణ గుప్త

— —

భూపతి చక్రవర్తి

బరోడా మహారాజుగారికి బిరుదు

కలకత్తా డిస ౨౪

కలకత్తా సంస్కృత కళాశాల పండితులు బరోడా మహారాజుగు సర్ సయాజీరావు గాయక్వార్ గారికి "భూపతి చక్రవర్తి" యను బిరుదు ప్రదానించిరి.

డా. యస్. యన్. దాసు గుప్త గారు కళాశాల అధ్యాపకులు మహారాజుగారిని స్వాగత పరచిరి. స్వచ్ఛంద సేవకులు గార్డుఆఫ్ ఆనర్ వందన మొసరించిరి.

మహారాజు గారు "సభామంటపమునకు చేరగనే పండిత దేవనంద గారు ఆశీర్వదించిరి ప్రధానోపాధ్యాయులు మహారాజు గారిని పుష్ప మాలాలంకృతుల చేసిరి. ఇదివరకీ కళాశాల నుండి రవీంద్రునికి, సర్ మన్మథనాథ్ ముకర్జి సర్ ఫ్రాంసిస్ యంగ్ గారికి గౌరవపట్టము లొసగిరి.

జ్ఞానపిపాసకులకు ఆదర్శకుడు

లోధియన్ ప్రభువు ప్రశంస

అలహాబాదు డిసెం ౨౩

ఇంగ్లాండులో యిపుడు కన్సర్వేటివు, లేబరు, లిబరలు పార్టీలలో ప్రధానసమస్యలలో విభేదములు లేవు. అన్ని పార్టీలవారును వ్యక్తి స్వాతంత్ర్యమునకోయ ముందు యున్నారు. నానా జాతి సమితి ప్రదేశముల ఆచరణలో నుంచుటకు తగిన యేర్పాటు లేకుండుటచేతనే అది నిరుపయోగకారి యగుచున్నది. అయిరోపా ఖండము నందు ౨౫ స్వతంత్రదేశములుగలవు. రష్యాను విడచినచో ఇది భారతదేశమంతయుండును. భరతఖండమునందును ౨౫ స్వతంత్ర దేశము లుండెడివో ఇపుడు యూరోపునందు నానాజాతి సమితి యుండెడి దుస్థితియే యుండి యుండెడిది. ఇండియాలో తప్ప ప్రపంచము వంటె వృటను శాంతిలేదు, ఇండియాలో స్వతంత్ర రాష్ట్రములున్నయును కలసి సమాఖ్యరూపము నేర్పరచుట, సమాఖ్యకు సర్వాధికారము నుండుటయు ప్రశంసనీయము" అని నేడు లీడరుపత్రికా కార్యాలయమునందు యొసగబడిన విందునందు ప్రసంగించుచు లోధియన్ ప్రభువుగారు సుడివిరి. వీరికి స్వాగతమొసగుచు శ్రీ చింతామణి, శ్రీనివాసశాస్త్రి ప్రభృతులుపన్యసించిరి. చింతామణి గారు "లోధియన్ ప్రభువు భారతదేశమునకు ముఖ్య స్నేహితుడు" అనియు, శ్రీనివాసశాస్త్రిగారు, "జ్ఞానపిపాస గలవారికి లోధియన్ ప్రభువు ఆదర్శుడనియు, ప్రశంసించిరి.

మహాత్ముని ఆరోగ్యము

బొంబాయి డిస ౨౫

డాక్టరుల అభిప్రాయానుసారము మహాత్ముని ఆరోగ్యము సంతృప్తికరముగా గలదు. ప్రతిరోజు సాయంకాలంవేళ సముద్ర తటముపై షికారు సలుపుచున్నారు. రక్తపుపోటు తగ్గినది.

సాంటింగ్ రాష్ట్రము

షాంఘాయి డిస ౨౫

జపాను సేనలు సాంటింగ్ రాష్ట్రమునందు సేసు తరుపుహారము లారంభించినవి. మరొకదళము పీతసాగరము దాటి దక్షిణప్రాంతముకు చక్కని సురక్షితప్రదేశమును ఆక్రమించుకొనినది

ఇండియన్ గ్రాండ్ నేషనల్

లాహోరు డిస ౨౫

భారతదేశమందు పెద్దగుర్రముల పందెము ముఖ్యందు మేజరు జె. సి. ఆధారా గుర్రము క్వాక్విషాట్ జయించెను. విజయముగాంచిన ఈ గుర్రమునకు 3 వేల రూప్యములు, ౨౦ పౌ. ల్లవిలగల కప్పు బహుమానమొసగ బడినవి.

గోలకొండపత్రిక

ఈశ్వర నామ సం॥ర మార్గశిర బ॥ ౧౦

సోమవారము

మహాంతు ఆదర్శము.

తారకేశ్వర దేవాలయము యొక్క శ్రీజగన్నాధాశ్రమ దండీస్వామిగారు మొన్ననే మహాంతుగా ఏర్పాటు అయినారు. ఏర్పాటు అయిన సందర్భములో వారిట్లు సెలవిచ్చినారు:—

"నేను తారకేశ్వర భవనములో నివసించగోరను. అబంగ్లా ఒక కళాశాల కొరకై వినియోగింప దలచినాను. అందు విద్యార్థులు బ్రహ్మచర్యాశ్రమ బద్ధులై హిందూసంస్కృతి, హిందూ మతజ్ఞానము, హిందూత్వ భావములు అలవడ జేసికొందురు గాక"

ఈ తారకేశ్వర దేవాలయము బెంగాలు రాష్ట్రములోనెల్ల ధనవంతమైనట్టిది. దక్షిణహిందూస్థానమందును తిరుపతి క్షేత్రమువంటి దేవస్థానములు చాలగలవు. వాటికిని మహాంతులుకలరు. వారును కోటీశ్వరులైయున్నారు.

అదేవిధముగా దక్షిణహిందూస్థానమందు, ఉత్తరహిందూస్థానమందు, అనగా భారతదేశమందంతటను అనేకపీఠములు ఏర్పడియున్నవి. ఈపీఠాధిపతులు చాలమట్టుకు సన్యాసులైనవారు. వీరు సర్వదా సంచారము చేయుచుందురు. పూర్వమీపీఠములను స్థాపించి ఆచార్యులు హిందూమత సంరక్షణార్థముగాను, హిందూమత బోధకొరకును హిందువుల నైతికాభివృద్ధికిని ఏర్పాటు చేసియుండిరి. అంతేకాదు, ఆయాచార్యులే ప్రాచీనమందు హిందూమత పునరుద్ధరణముగావించిరి. ఒకనాడుహిందూమతమును బౌద్ధమతము ఇంచుమించు పూర్తిగా మ్రింగివేసి విజృంభించియుండెను. ఒకనాడు జైనమతముకూడ దేశమందంతటను వ్యాపించి కోట్లకొలది జనులను తనలో కలుపుకొనెను.

ఈరెండు మతములును హిందూమతమునుండియే జన్మమెత్తినవైనను హిందూమతమును దూషించుచు వేదములనుపూర్తిగా నిరాకరించుచు విరుద్ధ ప్రచారము గావించెను. అందుచేత హిందువు లీరెండు మతములను పాషండ మతములలో, నాస్తిక మతములలో జమాచేసిరి. అట్టిమతములను మరల అణచినట్టి కీర్తి విశేషముగా శ్రీమదాది శంకర భగవత్పాదులకు కలిగినది. వారు అద్వితీయ మేధాసంపన్నులు. ఆసేతు శీతాచలమువరకు పాదచారులై సంచరించి సర్వమత ఖండనమును చేసి వైదికమతమును స్థాపించి నానాస్థలములందు పీఠముల స్థాపించిపోయిరి. వారి తర్వాత నానాపీఠములు బయలుదేరెను కాని ఆనాటి ఆద్యాచార్యులకును, ఈనాటి పీఠాధిపతులకును చాలభేదము కలదు. ఆనాటివారు హిందూమతమును రక్షించి ఇతర మతములలోనికి పోయినవారిని మరల వాపసుతీసుకొనిరి. అట్లు తీసుకొనకుండిన నేటికిని హిందూదేశమందు ఎచ్చట చూచినను జైన బౌద్ధమతములే యుండెడివి. ఈనాటి పీఠాధిపతులు పరమతములనుండి వచ్చు వారిని హిందూమతములోనికి స్వీకరించుటలేదు. పైగా హిందువులలోనున్న వారినే వెళ్లిపోవుట కనుకూల పడుచున్నారు. ఎట్లన స్వాములవారికి అంక్షపెట్టుటకును, బహిష్కార పత్రములిచ్చుటకును అధికారము లున్నవి. అట్టి శ్రీముఖములవలన శిష్యకోటి క్రమేణ పీఠములనుండి పరాఙ్ముఖ మగుచున్నది.

ఈనాటి పీఠాధిపతులు సాధారణముగా పూర్వాచారపద్ధతిని గట్టిగా అవలంబనము చేసినట్టివారు. వారవద్ద బ్రాహ్మణ ప్రాముఖ్యతయేకాని ఇతర హిందువుల ప్రాముఖ్యత లేనేలేదన వచ్చును. వారికి (సన్యాసులైనను) కుల నియమములు అంటుముట్టులు మెండుగా నున్నవి. వారికి రాజాధిరాజ పరమేశ్వరుల దర్జాలు కలవు. ఎక్కడికి పోయినను వారికి ఏనుగుల ఊరేగింపులు, బాజాభజంత్రీలు, పంచభక్ష్య పరమాన్నములు, శిష్యకోటిపై దండయాత్రలు, ౧౧౦౦ మొదలుకొని ౧౧౧౦౦ వరకును అంతకు మించియును వారిపాదపూజలో వినియోగింప బడుచుండును. చిల్లర మొత్తములు వారి కంటికగపడవు. వారెచటనుందురో అచ్చట దినమును సంతర్పణలు. అవియు కేవలము బ్రాహ్మణ సంతర్పణలే. హరిజనులవంటి బీదలకు సంతర్పణలు అవసరములేదు. హరిజనుల గాలియే వారికిసోకకూడదు. కాని హిందువులలో హరిజనులు కోట్ల వరకుండినను వారిని విచారించుటకు వీరికి బుద్ధిపుట్టకుండినను పీఠాధిపతులందరును జగద్గురువులే!

ప్రకృతము చెప్పబోయిదే మన కాలము మారుచున్నది. పీఠాధిపతులును కాలానుగుణ్యముగా హిందూమత పునరుద్ధరణకు పూనుకొనినవారి గౌరవము, వారియందు భక్తి, వారిపీఠములకుశక్తి త్వరలో అలవడును పీఠాధిపతులు తలచుకొనినచో వారివద్ద ద్రవ్యముచే ఒక్కొక్కరు కొన్ని కళాశాలలను నడిపింపవచ్చును.

ఈపద్ధతికి త్రోవజూపినట్టి శ్రీదండీస్వామిగారికి హిందూ ప్రముఖులందరును ధన్యవాదము లర్పించుచున్నారు. తారకేశ్వర దేవాలయము యొక్క ప్రఖ్యాతియు ప్రపంచమందు వ్యాపించి పోవును.

వాస్తవిక పరిస్థితి

దేశాభ్యుదయమునకు ప్రజాభిప్రాయానుసారము పరిపాలనము జరుపబడునని అనుకొనబడు కాంగ్రెసు ప్రభుత్వము బ్రిటిషు ఛత్రముక్రింద యేర్పడినది. ఇదివరకు ప్రజా క్షేమమునకై తమ సర్వస్వమర్పించిన త్యాగమూర్తులు నేడామహారథమునకు సారథులుగాగలరు పరిపాలనా రహస్య వివరములు తెలియని అమాయకులనేకులు. ఒకప్పుడు జన సామాన్యాభ్యుదయమునకు కష్టపరంపరల స్వాగతపరచిన దేశసేనా ధురంధరులు సూత్రధారులుగా యేర్పడుటవలన, కాంగ్రెసు రాజ్యము స్థాపింపబడినదనియు, తమకష్టసుఖములు తీర్చగలవని యువ్విళ్ళూరుట యింకను గలదు. కాని వివరములు తెలిసిన యీ సూత్రధారులు ప్రజలను తమ విశ్వాసములోనికి గ్రహించి వాస్తవిక పరిస్థితులు, వీరి ప్రయత్నములు, ఒసగబడిన అధికారములు వివరముగా నిరూపించియుండిన ప్రజలయందిట్టి అందరాని ఆశలు కలుగకుండెడివి.

మధ్యరాష్ట్ర ప్రధానామాత్యులగు గో. డా. ఖరేగారు మొన్నపూనా నగరమునందు[illegible] నాటి,

మాస్కోనుత్రనుకరించుడు

పూనా డిస ౨౫

నిన్న సాయంకాలము తిలకమందిరములో సభ్యుడు సజ్జాదుజహీరుగారి అధ్యక్షతక్రింద జరిగిన బొంబాయి రాష్ట్రీయవిద్యార్థి మహాసభయందు రష్యాసారస్వతాధ్యయనము మాస్కో అనుకరణమునకై సెక్కుడు ప్రబోధింపబడినది. "మీరు మాస్కోను ప్రతికార్యమునందనుకరింపుడు. అదియే నేను మిమ్ముల కోరునదియని మహాసభ ప్రారంభోత్సవము సలుపుచు సేనాపతి బాపట్ గారు ద్ఘోషించిరి "మాస్కో నేటి జరుసులం, మక్కా, కాశి," యని సజ్జాదుగారు తెలియజేయుచు విద్యార్థుల స్థానమును చర్చించుచు సామ్రాజ్యతత్వ దౌర్జన్య కుట్రలన్నియు అంతమొందించుటయే మన ముఖ్య కర్తవ్యము. వర్తమాన సామ్రాజ్యసమరము అనగా ఫెడరేషను నిరోధించవలయును. ఇది సమిష్టి నియోజకవర్గమేర్పడినచేగాని నెరవేరదు. విద్యార్థులందరు కాంగ్రెసు, శ్రేడు యూనియన్ కాంగ్రెసు, వ్యవసాయకులలో చేరమై సమిష్టిరంగ మేర్పరచుటత్యవసరము. సోవియేటు రష్యాయందేర్పడిన శాసనమువలన నేకార్యము, విశ్రాంతి, విద్యాసత్వములు సిద్ధించునని హెచ్చరించిరి.

మెక్సికోలో భూకంపము

మెక్సికో డిస ౨౪

భూమి చాలా తీవ్రముగా కంపించినది. ఇంతవరకెన్నడును యిట్లు కంపించనటుల ౮౫ కొనుచున్నారు. నగరమంతయు సుమారు ౧ నిముషముల వరకు కంపించుచుండెను. పరిసర ప్రాంతములందు ఇతరనగరములలో భూకంపమువలన చాలా నష్టము సంప్రాప్తించినది అయినను మెక్సికో నగరమునకు మాత్రము అంతగా నష్టము కలుగలేదు. యింతవరకు యిద్దరు చనిపోయినట్లు తెలియుచున్నది. కాని అంతర్భాగములందు చాల నష్టము కలిగినట్లు అనుమానము గలదు. తంతివార్తలకు ఆటంకము లేర్పడినవి.

హిందూ మహమ్మదీయ సఖ్య భావములు

బొంబాయి డిసెం; ౨౪

పూనా నగరమందలి సోనియా మారుతి దేవాలయ వ్యవహారములో హిందూ మహమ్మదీయులకు సఖ్యభావము లేర్పడినందులకు ప్రభుత్వమువారు సంతసించుచు యిదివరకు ౧౯౩౮ ఏప్రిల్ మాసములో జరిగిన మత కలహములందు నిర్బంధింపబడి శిక్ష అనుభవించుచున్న ౨౨ గురిని ప్రభుత్వము వారు విడుదల చేయుచున్నారని ప్రకటన శాఖవారు తెలుపుచున్నారు.

స్యసించుచు "రాష్ట్రీయస్వాతంత్ర్యము నకు ప్రవేశముకలిగినను ద్వంద్వప్రభుత్వ విధాన మింకను విచ్చలవిడిగా గలదు. ఈ ద్వంద్వప్రభుత్వమంతమైనదనియను కొనినదాని పెనుభూతమింకను ప్రభుత్వమునుపట్టి పీల్చివేయుచు సంపూర్ణాధికారము వహించుచున్నదనిని తెలిపిన వాస్తవిక పరిస్థితు లమూల్యములు. ఇట్టిస్థితియందు రాష్ట్రీయ ప్రభుత్వములుగాని, కాంగ్రెసు మంత్రివర్గములుగాని ప్రభుత్వముపేర ప్రజలకు మేలు సలుపుదురని విశ్వసించుట సమంజసము. ఆ "పెనుభూత" మే వీరిని యేదోయొక రూపమున నావరించి యుండుటచే జనసామాన్యమునకు వీరికిమధ్యగలభాతృ సంబంధము రానురాను అంతమొందవచ్చును. ప్రజలకు వీరిపైగల విశ్వాస మవిశ్వాసముగా మారిపోవునేమో?

వీరు అధికారము వహించియున్నను ప్రజలయందు మాత్ర మశాంతి తగ్గలేదు. నేడింకను "రాజద్రోహ" నేరములక్రింద ప్రజలస్థితిగతు లున్నదున్నట్టు తెలుపువారి నిర్బంధములు యథేచ్ఛముగా జరుగుచున్నవి. గ్రామీకులు యజమానుల వలన కలిగింపబడుచున్న అన్యాయ అత్యాచారములు భరించలేక తహతహపొందుట యటులే గలదు. వ్యవసాయకులలో యేర్పడిన అసంతృప్తి మూర్ఛగానున్నది. అదివరకు సలుపబడి వలన నాయకులుగా నుండినవారు నేడు పరిపాలనాసనమునెక్కియుండుటవలన పరిపాలకుల నిందించుటకు సాహసింపకున్నారు. కాబట్టి అన్యరాష్ట్రముల మంత్రులు సహితము తమకేర్పడిన వాస్తవిక పరిస్థితులు ప్రజలకు విశదపరచిన ప్రజలకెంతయో మేలుచేసిన వారగుదురు.

గుంటూరు కళాశాలలో సమ్మె

గుంటూరు డిస ౨౫

డి. యఫ్. ముఖర్జీగారి ప్రయత్నమువలన ఆధికారులకు సమ్మెచేసిన విద్యార్థులకు మధ్య రాజీ కుదిరినందున ఆంధ్రక్రైస్తవ కళాశాల సమ్మె అంతమొందినది.

ఋణ పరిష్కార చట్టము

మదరాసు శాసనసభలో చర్చింపబడి సెలెక్టుకమిటి కప్పగించబడెను

మదరాసు డిసెం: ౨౩

మదరాసు శాసనసభలో ప్రధాని శ్రీ రాజగోపాలాచారిగారిచే ప్రతిపాదింపబడిన ఋణపరిష్కారచట్టము ౨౧, ౨౨ తేదీలలో చర్చింపబడి ప్రతిపాదకుల సూచన ప్రకారము సెలెక్టు కమిటీకి అవసర సవరణలు గావించి నివేదిక సమర్పించుకొనుటకు ఒప్పగించబడెను. సెలెక్టు కమిటీవారు ఈచట్టముగూర్చి ఆలోచించి జనవరి ౨౫ తేదీ నాటికి నివేదికను శాసనసభవారి కర్పించుకొనవలెను. ఈ కమిటీకి సర్ మహమ్మదు ఉస్మాన్, డాక్టరు పి.జె.థామసు, టి. ఏ. రామలింగం చెట్టియార్, బి. భీమారావు, కె. బి. శ్రీనివాసయ్యంగారు, కె. మాధవమీనన్, అక్కరాజు సుబ్బారావుగారలు చట్టసభ పక్షమునను, అప్పాదురైపిళ్లె, అబ్దుల్ హమీదుఖాన్, జి. కృష్ణారావు, కె.ఆర్.కరాంతు, టి. ఎన్. రామకృష్ణారెడ్డి, మునిస్వామి పిళ్లె (మంత్రి) సి. రాజగోపాలాచారి (ప్రధాని) గారలు శాసనసభ పక్షమునను సభ్యులుగా యెన్నుకొనబడిరి.

ఇదేచట్టము, చట్టసభయందు డాక్టరు రాజన్ (మంత్రి) గారిచే ప్రతిపాదింపబడెను. సర్ కె. వి. రెడ్డి చట్టమును తీవ్రముగా ప్రతిఘటించిరి. రెండుదినములు చర్చ జరిగిన యనంతరము చట్టము సెలెక్టుకమిటీ వశపరచుట కంగీకరించబడెను.

గృహ పరిశ్రమలు

బొంబాయి డిసెం: ౨౪

ప్రభుత్వమువారు ఆదాయవ్యయ పట్టికయందు గృహపరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేకించిన ౧ లక్ష యేబదివేల ద్రవ్యమునుండి 33వేల రూప్యముల వ్యయముతో పారిశ్రామిక యింజనీయరుకు సహాయార్థమొక పరీక్ష కర్మాగారమేర్పరచబడినది. గృహపరిశ్రమలు, యితర చిన్న పరిశ్రమల అభివృద్ధికి వలయు సాధనములు యీ కర్మాగారమునందు కనుగొనబడును. ఈ కర్మాగారమునందు గాజులు, నూనె తీయుట, జనుముతీయుట, కృత్రిమ బంగారుతీగెను —జరీ—తీయు విధములు సులభముగా కనుగొను ప్రయత్నముల కవకాశము లేర్పరచబడినవని ప్రభుత్వమువారు తెలుపుచున్నారు.

చైనా దివసము

అలహాబాద డిస ౨౫

అఖిలభారత కాంగ్రెసు మహాసభాధ్యక్షులగు పండిత జవహర్లాలు నెహ్రూగారు దిగువ పత్రికా ప్రకటనము గావించుచున్నారు:-

నేనిదివరకే జపానువారి ముట్టడివలన చీనావారికి సంభవించుచున్న అఘాతముల వివరించుచు భారతీయులను చీనావారికి సాయమొనరించుటకు అపీలు చేసియుంటిని. సర్వసేనాధిపతియగు జనరల్ చు టేగారు నాకువ్రాసిన దిగువ లేఖ నేడేఅందినది. అది చీనాభాషయందు గలదు. దానియందు వారు సాయమపేక్షించిన విషయము వివరముగా బోధకాగలదు.

జనరల్ చూటేగారు కొన్ని సంవత్సరములకు పూర్వము అనేక ఆటంకములు కష్టములు కలిగినను ధైర్యము త్యజించక ౫౦౦౦ మైళ్లదూరమువరకు నడిపిన అపూర్వ సైనికవిషయములు జ్ఞాపకమొనరించుచున్నాను. ఆవిషయములన్నియు సైనిక చరిత్రలందు సువర్ణాక్షరములలో లిఖింపబడి యున్నవి.

భారతదేశమందంతటను క్రి. ౧౯౩౮ జనవరి ౯వ తేది ఆదివారంనాడు చీనా దివసోత్సవము జరుపవలయును. ఆరోజు బహిరంగ సభలద్వారా చీనావారి వైద్య సహాయార్థము చందాలు వసూలుచేయవలెను. ఆ వసూళ్లన్నియు అలహాబాదయందలి స్వరాజ్య భవనములోగల అఖిలభారత కాంగ్రెసు సంఘము యొక్క విదేశశాఖకు పంపవలయును.

షహీదుగంజు మసీదు హడావుడి

లాహోరు డిస ౨౫

షహీదుగంజ మసీదు యుద్యమమును నడుపుటకు దీక్షవహించిన అహరారు పార్టీవారి ఆదేశానుసారము ౭ రు వాలంటీర్లు తద్జమాన్ ఆలీఖాను పత్రికా సంపాదకుడగు ఎం. ఎం. ఒషీరుగారి నాయకత్వముక్రింద నూరేగింపుగా మసీదుకువెళ్ల పోలీసు వారివలన నిర్బంధింపబడిరి. ఒషీరుగారు మరొకరిని మాదించిరి. వజీరుఖాన్ మసీదునందుజరిగిన సభయందు నిర్బంధింపబడినవారు ప్రశంసింపబడిరి.

ముసోలిని ఆగాఖాన్ ఇటలీపత్రికల వైఖరి

లండన్ డిస ౨౪

రెష్టసెంటు కర్నలు ఫైచర్ నీకార్ ముసోలిని ఆగాఖాన్ గారి సంభాషణంవిషయమై పార్లమెంటునందిటుల ఒలికెరి,

ఇటాలియన్ మసోలినిగారొనర్చిన వాగ్దానములు పూర్తియయిన ప్రపంచమునందలి అరబులందరు ఇటలీప్రభుత్వముతో సేకీభవించితీరెదరు. ఈవిషయమై ఆగాఖాన్ గారిని విచారించ మేమందరము భారతదేశమునందు మా చక్రవర్తి పాలనమున సౌఖ్యముగా గలమని నుడివిరి.

కాని ఆగాఖాన్ గారి మాటలను యిలా మార్చుటవలన మహమ్మదీయ ప్రపంచమునందు వారికిగల గౌరవము నిలుకగలదా?

బట్లర్

డిల్లి డిసం: ౨౫

మిస్టరు హిరాల్డు బట్లర్ గారు అలహాబాదయందు పండిత జవహర్లాలు నెహ్రూ, సర్ తేజ బహద్దురు సప్రూ, డా. కె. యన్. కట్జూ గార్లతో కలిసి మాటలాడెదరు.

మధ్యరాష్ట్రములో మద్యపాన నిషేధము

నాగపురము డిస ౨౫

సాగరుజిల్లా నరసింగపూరు సబ్ డివిజన్ ఆకోటు తాలూకా, బడ్నేరా, హింగఘాటు, కట్నీ మురవరా నగరములందు తప్ప రాష్ట్రమందెచ్చటను కల్లు, దేశీయ సారాయివ్యాపారమును జనవరి ౧౯౩౮ నుండి పూర్తిగా ప్రభుత్వమువలన నిషేధింపబడినది. ఆప్రదేశములందు సహిత మీ వ్యాపారము ప్రత్యేక అనుమతిపై జరుగవలయునని ఆజ్ఞాపింపబడినది.

శత్రువులకు హెచ్చరిక

మాస్కో డిస ౨౨

"మీరందరు ౧౯ సంవత్సరములనుండి ప్రపంచశాంతిని సంరక్షించుచున్నారు. ఇంకను యెక్కువకాలము వరకు మనమందరము దీనిసంరక్షణయందే మున్ను అమైయుండుట ముఖ్యము. మనము మన రాజ్యసంరక్షణమునకు దీక్షవహించకుండిన మనమందరము ద్రోహుల మగుదుము. మనము మన సమిష్టివ్యవసాయముతో ఆర్థిక సౌభాగ్య, అభ్యుదయ సౌభము నిర్మింపవలయు"నని ప్రధానామాత్యులగు మొలటోఫ్ గారు మాస్కో నగరమందలి మొలటోఫ్ వార్డుయందు వోటర్లను సంబోధించిరి. ఈవార్డు వీరిపేరనే గలదు.

వీరు సోవియేటు శత్రువర్గముల హెచ్చరించుచు "మిలన్ శిఖరములపై ప్రజ్వలితములై ప్రకాశించుచున్న అరక్తనక్షత్రముల దిలకింపుడు. అవియెంత శాంతముగా, ప్రజ్వలితము గుచున్నవి. ఆనక్షత్రములు మాస్కోనగరమందలి మారుమూలలనుండి సహితము దృగ్గోచరములై తీరున"ని బలుకుచు "యుద్ధమే తటస్థించిన మన శత్రువర్గమునకు మనమెంత శక్తివంతులమో, ధైర్యస్థైర్యము గలవారలమో, రణోన్మాదులమో విశదముకాగలదు. మిలన్ నక్షత్రములనుండి ప్రసరితమయగుచున్న అపూర్వకాంతి, జ్వాల తీవ్రతలు వారికి విశదమైతీరు"నని నుడివిరి.

బీహారు మంత్రుల విజయము

కార్యదర్శి క్షమాపణ

పాట్నా డిసెం ౨౩

బీహారు ప్రభుత్వ నియామక ప్రధాన కార్యదర్శి డబ్ల్యు.బి. బ్రెట్టుగారు జిల్లా అధికారులకు శాశ్వత కార్యదర్శులలో సెకరిచైన నౌకరి సంకటములేని ఉత్తరువును పాటింపరాదని జిల్లా అధికారులకు పంపినఆజ్ఞవలన మంత్రుల అధికారములకు భంగముగలిగెనని బీహారు శాసనసభలో ప్రతిపాదింపబడిన అభిశంసనతీర్మానమునుగూర్చి ప్రధానమంత్రి ఇట్లు ప్రకటించెను:—

ఈ విషయమున ప్రధాన కార్యదర్శిని విచారించగా దీనికి కేవలము వ్యక్తిపరముగా నొసగిన సలహాకంటె యెక్కువవిలువ యుండబాలదు. ఇట్టిలేఖను వ్రాసినందులకు నేను విచారించుచున్నాను. అని సమాధానము నొసగియున్నారు, ఈ ఉత్తరువు రద్దుపరుపబడినది. ప్రభుత్వ శాశ్వత కార్యదర్శు లెవరును యికముందు మంత్రివర్గముయొక్క అనుమతి పొందకుండ ప్రభుత్వ భావమును వహించిన మంత్రివర్గము ఉత్తరువుల అర్థమును, తాత్పర్యమును విశదీకరించుటగాని లేక సైకొనవలసియుండు సర్క్యులరు విశదించుటగాని ఉత్తరువుల పంపరాదని ఆజ్ఞ యొసగబడినది. జిల్లా అధికారులకు మంత్రుల అధికార పరిమితిని నిర్వచించుట ప్రభుత్వకార్యదర్శి పనికాదు. అతనికి సందేహము, ఆక్షేపణ యున్నచో మంత్రివర్గమునకు తెలుపవలయును."

శ్రుతిధారులు

గొప్ప జ్ఞాపకశక్తిగలవారలు అన్నియుగములలోను, అన్ని తరగతులలోను, పూర్వమేగాక ఇప్పటికిని గలరు. చరిత్ర స్థిరముగ నుంచబడని జనశ్రుతివల్లనో మనకు ఇపుడు తెలియు కొన్ని శకములబట్టి, కొందరి పేర్లు ప్రసిద్ధముగ నిలచిపోయినవి.

తెమిస్టోక్లిస్ (కొందరు పైథాగోరస్ అని అందురు) తనకాలములో ఎథెన్సు నగరమందు నివసించుచుండిన జనములలో అందరిని ఎరుగుదురనియు, వారలలో ప్రతివారిని పేరుపెట్టి చెప్పగలరనియు చెప్పబడినది. ...

గావలసినంత ఇవ్వబడిన ... (continued column)

చేనేత పారిశ్రామిక మహాసభ

అంగీకరింపబడిన తీర్మానములు

నిజామాబాదులో శ్రీ ... గారి అధ్యక్షతక్రింద జరిగిన ... చేనేత పారిశ్రామిక మహాసభలో ఈ క్రింది తీర్మానములు అంగీకరింపబడినవి —

(౧) గిర్నీల పోటీవలన చేనేత పరిశ్రమ క్షీణించుచున్నందున, నైజాము రాష్ట్రమందలి చేనేత ... నానాకష్టముల పాలగుచున్నారు. కావున చేనేత ... పారిశ్రామికులు పడుచున్న ... ప్రభుత్వమువారిని యీ సభవారు ప్రార్థించుచున్నారు.

(౨) మిల్లునూలు చాల ప్రియముగా ... చేనేత వస్త్రముల ... ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

(3) చేనిమగ్గములమీద నేయు రకము ... మిల్లులమీద నేయకుండునట్లు ఏర్పాటు చేయింపవలయునని ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

...

నిర్బంధోచిత ప్రారంభ విద్య అవసరము

పంజాబు ప్రధాని ఆశయము

"పంజాబు ప్రభుత్వమువారు ... నిర్బంధోచిత ప్రారంభ విద్యా విధానమును ... ప్రవేశపెట్టవలెను ..." అని ప్రధాని సర్ సికిందర్ హయాత్‌ఖాన్ ... ఉపన్యసించిరి.

(ప్రత్యేక వసతి ... తీర్మానములు ... ప్రభుత్వమువారిని యీ సభవారు ప్రార్థించుచున్నారు)

(౧౦) ...

ఇండియాలో గొప్ప భీమా కంపెనీ

హిందూస్థాన్ కో ఆపరేటివ్ యిన్స్యూరెన్సు

సొసైటీ లిమిటెడ్.

తమ జీవితమును భీమాచేసి అసాధారణ లాభమును, సౌఖ్యములను పొందుడు

ఫండ్లు — రెండున్నర కోట్లు

1936—37 లో క్రొత్తవ్యాపారము రెండుకోట్లు

యెనుబది రెండులక్షల రూపాయిలు.

చెల్లించిన మొత్తముఒకకోటి మూడులక్షలు.

బోనసు సంవత్సరమునకు వెయ్యికి 2

ఎండోమెంటు పాలిసీలపైన 23 రూపాయిలు

జీవిత భీమాపైన 20 „

హెడ్డాఫీసు — కలకత్తా

బ్రాంచీలు — బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, పాట్నా, లాహోర్, లక్నో, ఢక్కా, నాగ్‌పూర్.

లోకల్ ఆఫీసు — సెంట్రల్ బ్యాంకు బిల్డింగ్, సాహెరా

ఉస్మాని

1936

క్రొత్త వ్యాపారము

10 కోట్లను మించినది.

ప్రజాభిప్రాయమే యీజయమునకు కారణము

బీదలకును ధనికులకును జీవితభీమాయే నిస్సంశయముగా ఉత్తమమైన పెట్టుబడి ఏయితర పెట్టుబడిచేతను చేకూరని పూర్తిధనసహాయము, జీవితమును భీమాచేసినవారి ఆధీనులకు ప్రథమమునుండియే దొరకచేయును.

ప్రతిసంవత్సరము లక్షలకొలది జనకోటి ఓరియంటల్ లో భీమాచేయుచున్నారు దీనికి తమ జాతివ్యాపకత, స్థిరత్వము, అదియిచ్చు రక్షణయేసాక్షి

ఇప్పుడే ఓరియంటల్ పాలసీలో పెట్టుబడి పెట్టుడు.

వివరములకు

కవాస్జీజంషట్జీఅడుక్	డీ డి. జట్కర్
దక్కన్ చీఫ్ ఏజంట్లు	క్యాన్‌వాసింగు ఏజంటు
ఓరియంటల్ లైఫ్ ఆఫీసు,	752, రసిడెన్సిరోడ్డు
యీస్ట్ స్ట్రీట్ పూనా 1	హైదరాబాద్, దక్కన్

జార్జి హెచ్ పాల్

ఇన్‌స్పెక్టర్ & ఆర్గనైజరు ఎ-46 నారాయణగూడ యూనివర్సిటీ గార్డెన్లదగ్గర హైదరాబాదు

యం. రాఘవేంద్రరావు, బి. ఏ, యల్ యల్. బి.

యిన్‌స్పెక్టరు, & ఆర్గనైజరు, వరంగల్.

రాష్ట్రములో పైకము వసూలు చేయుటకు యితర ఏర్పాట్లు —

సికింద్రాబాదు, నాందేడు—ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ యిండియా,

వరంగల్, ఔరంగాబాదు, జాల్నా, రాయచూరు లాతూరు,

సెంట్రలు బ్యాంకుఆఫ్ యిండియా లిమిటెడ్

కావస్జీ జంషేట్జీ అండ్ కో వారి ఖాతాకు జమకట్టవలెను,

వింగరేణి కాలరీలు—వి నాగభూషణం, ఏజంటు, ఓరియంటల్ లైఫు ఆఫీసు.

ఓ రి యం ట ల్

గవర్న్. సెక్యూరిటీలైఫ్ ఎష్యూరెన్సు కంపెనీలిమిటెడ్

స్థాపితము 1873 — హెడ్డాఫీసు బొంబాయి

బ్రాంచిలు, ప్రతినిధులు యిండియా అంతటగలరు

అన్ని జ్వరములకు

బాట్లివాలా ఎగ్యూమిక్స్చర్

మరియు మాత్రలు

అమ్మకమునకు సర్వాధికారమును పొందిన ఏజంట్లు—

పి యం పాట్నే అండుకో

ప్రిన్సెస్ స్ట్రీట్, బొంబాయి

Telegraphic Address 'Ligature'

ది

హైదరాబాదు పైనీర్ ఎష్యూరెన్సు

కంపెని లిమిటెడ్

83/3 పబ్లిక్ గార్డెన్ రోడ్డు — హైదరాబాదు-దక్కన్

(రాష్ట్రీయుల ప్రప్రథమ ముల్కీ సంస్థ)

సంపదనకొలది నిలువచేయుము — నిలువకొలది భీమాచేయుము.

కొన్ని ముఖ్యాంశములు

1 ధనికులకు, బీదలకు ఉపయోగమగునట్లు పలు బీ జీ నామములలో పాలసీలు

2 నూతన వివాహ, జీవిత డిబెంచరు పాలసీలు చాల కొలదిమొత్తముగు బీ జీ 12—8—0 లకు మాత్రమే.

3 "రోజుకొక అణా, నెలకొకరూయి" పాలసీలు

4. ఆకర్షణీయమైన పెన్షన్ పద్ధతులు, హౌస్ హోల్డ్ పాలసీలు.

5 స్త్రీలకు ప్రత్యేక భీమాపద్ధతులు

6 శిశువులకు వివాహ, విద్యావిషయిక పాలసీలు.

కావలెను. — మంచి పలుకుబడిగల గౌరవనీయులగు ఏజంట్లు సులభమైన పద్ధతులమీద కావలయును

వివరములకు వ్రాయుడు

హెడ్డాఫీసు

టెలిగ్రాం. "పైనీర్" — టెలిఫోన్ నెం. 810

ముఖ్యమైన బ్రాంచీలు

సిరిసిల్ల తాలుకా రైతుల యిబ్బందులు

క్షామము ప్రబలునేమోనని రైతులు భయపడుచుండుట

(గోలకొండ విలేఖరి)

సిరిసిల్ల డిసెంబరు ౨౧

కొలనూరు —

అతివృష్టిచే కొన్ని గ్రామములలో పైర్లు జాలువారిపోయినవి అనావృష్టిచే కొన్ని గ్రామములలో పైరు ఎండిపోయినవి.

నల్ల [illegible] తగిన [illegible] లేక పగిలిన [illegible] లు [illegible].

ఈ తాలూకాలో ముఖ్యమైనపంట పునాస [illegible] రైతులు [illegible] ఆధారపడియున్నారు. ఆ పునాసపంట [illegible] చింతపుల్ల కార్తెలో అలికిన చేనులు బాగుగా పెరిగి జొన్నకు [illegible] తగిలి [illegible] పోయినవి. హస్త కార్తెలో [illegible] పోయినవి. చూడగా [illegible] ముఖ్యము పునాస [illegible] పంటమునకు [illegible] మొదటి నుంచే [illegible] భయపడుచున్న రైతులు మహావిచారగ్రస్తులై యున్నారు.

ఒకవైపు తిండిలేక [illegible] చెల్లించుటకు మాయిని [illegible] సాహుకార్లు [illegible] బాధపెట్టుచున్నారు.

రెండవవైపు [illegible] పటువారీలు [illegible] చెల్లించి [illegible] రైతులను [illegible] చేయుచున్నారు.

వర్షములేక [illegible] నాశనమైపోయినవి. [illegible] పంటలు [illegible] యెండిపోయినవి ప్రత్తి [illegible] ఎవరును [illegible].

ఇప్పుడే ఎద్దుల గోదలకు మేత, నీరు కరువు [illegible] ఈ సంవత్సరము కరువు [illegible] సూచన [illegible] పశువ్యాధి [illegible] పశువులు చనిపోవుచున్నవి.

బొట్ల

[illegible] గ్రామములో [illegible] [illegible] తీసికొనిపోయిరి [illegible] గ్రామ పోలీసుద్యోగము [illegible] సంతృప్తికరముగా [illegible] రోగములు [illegible] ప్రజలు భయపడుచున్నారు.

దొంగలు

[illegible] ఒక పోలీసుజవాను ఇంటిలోనే దొంగలుపడిరి.

సి. ఐ. డి. పోరు

(ఒక విలేఖరి)

పూర్ణా డిస ౨౦

ఆంధ్రుల అభ్యుదయానికి [illegible] మార్గాలు [illegible] నిజామాబాదులో [illegible] కల పోలీసు [illegible] మహాసభ [illegible] లో [illegible] వెళ్లిరి [illegible] ఆంధ్రుల కష్టసుఖాలు [illegible] [illegible] ప్రభుత్వమువారికి [illegible] [illegible] ప్రజాభ్యుదయము [illegible] పరమావధిగా [illegible] పరిపాలనాగముము సాగించుచున్న నవాబు సర్ హైదర్ నవాజుజంగు బహద్దరుగారు తమ్ముతో ఆంధ్రుల [illegible] కృపయుండి [illegible].

మహాసభయందు [illegible] ఆంధ్రభాష [illegible] అంధ్రోద్యోగస్థులు [illegible] ప్రవిష్టానమునకు [illegible] వృద్ధులకు [illegible] పోయినలు [illegible] [illegible] మహాసభ పనులు [illegible] శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారి నిరంతర కృషిచేతనే [illegible] ముఖ్యముగా [illegible] ఆంధ్రాభిమానము వ్యక్తమగుట శుభసూచనము.

మహాసభానంతరము [illegible] జోరంగా [illegible] వెళ్లిరి [illegible] సి. ఐ. డి. పోలీసు, [illegible] యెక్కడికి [illegible] వచ్చుచున్నారనియు, యెక్కడికి [illegible] బాధించుట మొదలిడిరి. భాషాభిమానము [illegible] [illegible] ఆత్మగౌరవమునకు [illegible] కలుగలేదు [illegible].

అప్పటినుండి పశ్చిమ [illegible] అప్పటయి [illegible] పూర్ణాపోలీసు [illegible] విచారించగా మాకోమటలకు [illegible] ప్రతినిధులను [illegible] ఆంధ్రభాజన్ను ప్రకాశించుచున్నటుల తెలిసినది. అయినా యిది నేరమా?

(ప్రభుత్వమువారు ఈవిషయమున ఆధారములు [illegible] రైతులను [illegible] అనుమానములపై సి. ఐ. డి. లు బాధించరాదని [illegible] జరుగునని వచ్చును.)

ప్రకటన

నైజాము స్టేట్ రైల్వేకు సంబంధించిన యీ క్రింది స్టేషనులలో రాలిన మసి బొగ్గు (బూడిద) సాలీనా కంట్రాక్టు మీద 5 సంవత్సరములవరకు కొనగోరు వారి టెండర్లు కావలసియున్నది.

లాలాగూడ	— కాజీపేట
హైదరాబాదు డి జ	— వాడి
శికిందరాబాదు	— పూర్ణ
హైదరాబాదు సం జ	— ద్రోణాచలం

సీల్డు టెండరులు నైజాము రైల్వే లోకో అండు క్యారేజి సూపరింటెండెంటు లాలాగూడ, యన్ యి హాఫ్‌దొర గారికి 1938 సం॥ 10 వ జనవరి మధ్యాహ్నములోగా ఆఫీసులో దాఖలు చేయవలెను.

యిందుకు సంబంధించిన షరతులు పై చెప్పిన ఆఫీసులో తెలుపబడును.

డబ్లియు జి విక్కేలుసు,
లో కో సూపరింటెండెంటుగారు

మహబూబనగరం, నల్లగొండ జిల్లాలలో దుర్భిక్షము

రైతులకు తిండిలేదు, పశువులకు మేతలేదు

ప్రభుత్వమువారికి రైతుల నివేదన

నల్లగొండ, మహబూబునగరము జిల్లాలలోని అనేకగ్రామముల రైతులు అనావృష్టివలన పంటలు పండకపోవుటచే ౧౩౪౭ ఫ మొదటి రెండవ కిస్తుల భూమిపన్నును చెల్లించలేక, అధికఆందోళనకు లోనై గత రెండువారములనుండి సహాయార్థము వచ్చి తిరుగుచున్నారు ముఖ్యముగా ఈరెండుజిల్లాలలో స్వల్పవృష్టివలన పంటలు చాల తక్కువపరిమాణమునందు పండినవి ఈపంటలవలన వ్యవసాయ వ్యయము లభించుటటుండ, విత్తనములకైన వ్యయముకూడ పూడుటలేదు,పంట పండునను ఆశతో సాహుకారులవద్దనుండి తెచ్చుకొనిన ఆహారధాన్యములను తీర్చుకొనుటకై వారు నిర్బంధపెట్టుచున్నారు ఇట్టిస్థితిలో భూమిపన్నును చెల్లించుటకు వారికట్టి ఆహారమునులేదు పశువులకు మేత, నీరు దొరకకుండుటచే వివిధప్రదేశములందిప్పటినుండియే పశువులు మరణించుచున్నవి మొత్తముపై వ్యవసాయకుల హీనాతిహీనస్థితి దుర్భరముగా గలదు ఈసమయమున ప్రభుత్వమువారి సహాయము, మార్గదర్శకత్వము రైతులకు చాల అవసరమైయున్నది ప్రస్తుతము రైతులఅశాంతత తొలగుటకు మాలుగుజారీ కిస్తులను వాయిదావేయుట, మాఫీచేయుట అత్యంతావశ్యకమైయున్నది ఈ హృదయవిదారకమగు అశాంతత తొలగుటకు మాలుగుజారీ అధికారులు శ్రద్ధను వెంటనే యీవైపునకు రల్పి సాధ్యమైనంతత్వరలో అశాంతతకు లోనైయున్న రైతుల వాదులు చెదరను విశ్వాసము గలదు

నాగరకర్నూలు తాలూకాలోని పెద్దపల్లి, జాకల్లి, మద్దూర్, కోనాపూరు, కల్వకుర్తి అధికసంఖ్యాక రైతులు భూమ్యాదాయశాఖ కార్యదర్శిగారి సముఖమునకేతెంచి ప్రవాస, అభీకిస్తుల మాఫీ గూర్చి బహమన్ ౧౫వ తేదిన వారు ఒకవిజ్ఞప్తిని అర్పించుకొనిరి ఈ దరఖాస్తుపై భూమ్యాదాయశాఖ కార్యదర్శి కార్యాలయమునుండి ౧౩౪౭ ఫసలీ ఆర్ సంఖ్యగల ఆజ్ఞకాగితము తీర్మానానుసారము కిస్తువాయిదాకొరకు చర్యగావించుటకై మహబూబునగరం జిల్లా తాలూకుదారుగారి కాజ్ఞ యొసగబడెనని తెలియుచున్నది

రైతులదరఖాస్తుయొక్క సారాంశమిట్లు గలదు —

"ఈసంవత్సరము మాగ్రామములలో సకాల వర్షములు లేనందువలన చాలా తక్కువసేద్యము చేయబడినది సేద్యము చేయబడినంతవరకు వర్షములు లేకుండుటచే నష్టమైపోయినాలకంటె తక్కువపంట పండినది కొందరు రైతులకు యేమాత్రము పంటయే పండలేదు

దీనిచే రైతులు కొటకమువలన ఉపవాసములతో కృశించుచును,మేతలేకుండుటచే పశువులు మరణించుచున్నవి ఈసమయమున మొదటిరెండుకిస్తులభూమిపన్నును చెల్లించుటకై నిర్ణీతకాలమునకుపూర్వమే నిగ్రహపెట్టబడుచున్నది ఒకవేళ పశువులను అమ్ముటకు సంసిద్ధులైనను మేత దొరకకుటలేదు కావున కొనువాడెవడును లభించుట దుర్లభమగుచున్నది కావున యీ పరిస్థితులలో దేశత్యాగము గావించుటతప్ప మరియొక గత్యంతరములేదు

ఒకవేళ ప్రభుత్వమువారు ఉన్నతాధికారినొకని పంపించి పక్షపాతరహితముగ నిజపరిస్థితులు విశదమగునట్లు విజ్ఞాపకుల దారిద్ర్యస్థితిని, రెండుకిస్తులు సంపూర్ణముగా వసూలుకాకుండ వాయిదావేయుటకును, విచారణానంతరము మాఫీచేయుటకునుమహబూబునగరం తాలూకాదారుగారికాజ్ఞ ప్రసాదింపుడు అన్నీతిలోనే రైతులమగు మేము హైదరాబాదునుండి మాగృహములకువెళ్లుట సాధ్యమగును లేకుండెనచో కొటకము అన, ఋణములను చెల్లించుటకులేక నాశనమైపోయెదము"

(రయ్యతునుండి)

కర్నల్ ఫ్రెంచు మరణము

లండన్ డిసం

కర్నల్ జాన్సు ఫెడ్రిక్ శేవిక్సు ఫ్రెంచు మరణించిరి.

మెహదీజంగు టెన్నిసు స్టూడియం

బేరారు రాకుమారుడు ప్రారంభోత్సవము సలుపుట

హైదరాబాదు

నేటిసాయంత్రము హిజ్ హైనెసు ప్రిన్సు ఆఫ్ బేరారు మెహదీజంగు టెన్నిసు స్టూడియం ప్రారంభోత్సవమును ముషీరాబాదునందు గావించిరి ప్రారంభోత్సవ సమయమున వాలాషాన్ నవాబు మెహదీజంగు బహదుర్, వారిసతీమణి బేగం ఫకృన్నీసా బేగం, సాహెబ్జాదా నవాబు బసాలతుజా బహదురుగారలుండిరి హిజ్ హైనెసు ప్రిన్సఆఫ్ బేరారు, సాహెబ్జాదా నవాబు బసాలతుజా బహదురుగారలు టెన్నిసుఆట నాడిరి

నవాబు మెహదీజంగు బహదుర కుమారులు ౧౬వేల రూపాయిల వ్యయముతో ముషీరాబాదునందు ఒక టెన్నిసుస్టూడియం నెలకొల్పిరి దీనికి మెహదీజంగుస్టూడియం అని పేరిడబడినది ఈ స్టూడియమునందు ౩వేల మంది కూర్చుండుటకు సౌకర్యము కలిగించబడినది భారతదేశమునందుగల స్టూడియంలలో యిదే పెద్దది జనానా స్త్రీలకు వేరేస్థలము ప్రత్యేకించబడినది రాజవంశీయులకై ప్రత్యేకమగు యేర్పాటులు గావింపబడినవి ఈ స్టూడియం వెనుకభాగమున మరిమూడు టెన్నిసు కోర్టులు సిద్ధపరుపబడినవి

ఉస్మానియా సెంట్రల్ టెక్నికల్ ఇన్స్టిట్యూటు

బహుమాన ప్రదానోత్సవము

హైదరాబాదు

ఉస్మానియా సెంట్రల్ టెక్నికల్ ఇన్స్టిట్యూటు వార్షిక సమావేశమునందు రాకుమారి దుర్రెషహవారు దుర్వావా బేగంగారు విద్యార్థులకు బహుమానములను ప్రసాదించిరి సమావేశ ప్రారంభమున విద్యాశాఖా మంత్రులగు నవాబు మెహదీయార్‌జంగు బహదురు క్లుప్తముగా నుపన్యసించిన పిమ్మట ప్రిన్సిపాలులగు సి ఇ ఫిష్టర్‌గారు సంస్థయొక్క నివేదికను చదివిరి రాకుమారిగారు బహుమాన ప్రదానము గావించినపిమ్మట హిజ్ హైనెసు ప్రిన్సు ఆఫ్ బేరారుగారితో సహా విందునందు పాల్గొనిరి

మహాత్ముని ఆరోగ్యము

బొంబాయి

డాక్టరులందరు విచారించగా మహాత్ముని ఆరోగ్యము చక్కగా గలదనియు, రక్తపుపోటు తగ్గినటుల తెలియుచున్నది

రష్యాలో మరికొన్ని ఉరిశిక్షలు

మాస్కో

ప్రభుత్వమువారిపలన యుద్ధశిక్ష విధింపబడినవారలలో టర్కీయందు పూర్వము ప్రతినిధిగాయుండిన కారాఖాన్ గలడు

మరణము

హైదరాబాదు

పూర్వ అబ్కారి శాఖాధ్యక్షులగు నవాబు అలీపుయార్జంగుగారు నేటిరాత్రి మరణించిరి

చిట్టితల్లి

బ్యూఖాన్ యేరీస్ నగరంలో శ్రీసిస్ఫిక విల్లాఫిన్ అను ౧౧ సంవత్సరాల అమ్మాయికి పిల్లపుట్టింది ప్రపంచంలోకల్లా ఆమె చిట్టితల్లి అని అనబడుతూవుంది

తాగాల్సిందే

యూరపు ఖండానికి కాఫీ తాగటం నేర్పిన టర్కీదేశం అఖండాన విరివిగా యిప్పుడు కాఫీ వాడబడుతూవుంది ఇపుడు టర్కీదేశంలోనే ప్రాంతకులు సారాయి తాగటానికి అమితంగా ప్రోత్సాహం కలిగిస్తున్నా కాఫీ నిషేధానికి కంకణం ధరించటానికి శుభముహూర్తం నిరీక్షిస్తున్నారు

ముద్దుల వుత్సవం

ఇంగ్లాండునను పశ్చిమాన యింకా అపూర్వాచారాలు బాహాటంగా పట్టుకులాగుతూవున్నాయి పెనుకటికి సాక్సన్ కాలములోవున్న సాంప్రదాయాలు వాకెహాంప్టన్, డివన్ ప్రదేశాల్లో విచ్చలవిడిగా చలామణిలో వున్నాయి పాశ్చాత్యదేశాల ఆచారాలు పాశ్చాత్యులకు మొరటుగా వున్నా యువిమాత్రం గౌరవప్రదమే పెద్దపాడుగ తర్వాతవచ్చే క్రిస్టమస్ పిదప మొదటి ఆదివారం మధ్యాహ్నం పురుషులు తమ యిష్టంవచ్చిన కన్యలను, ఆ దక తెలియని వారిని వీధిలో యెవ్వరైనా అయినా, యేవిధంగా అయినా సరే ముద్దెట్టుకోవటం అగౌరవంగాదు అది మహాగౌరవం అది వొహా విచిత్రమైన రవికలోత్సవం అనొచ్చు

ToLet

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

ToLet

Volume 12

HYDERABAD - DECCAN

Monday 27 th December 1937

Number 65

కావాలెఅని జపానుసైన్యములు తీయబడలేదు

టోక్యో డిస ౨౬

"జపానువారి యుద్ధనౌకలు అమెరికా వారి యోడయగు "పానే"పై కావాలెనని యుద్దేశపూర్వకముగ కాల్చబడలేదు విచారణ యందు తెలియుచున్నది జపానుసైనికులు విదేశీయుల విషయములో ముఖ్యముగా అమెరికా వారి విషయములో సత్ప్రవర్తనతో మెలగుచు న్నారు" అని జపాను సైన్యాధికారులు సిద్ధపరచిన రిపోర్టును జపాను ప్రభుత్వము ప్రకటించినది.

అమెరికావారి భావము

అండన్ డిస ౨౬

అమెరికాపత్రికలు తీవ్రరూపమున జపాను వారిని నిరసించుచున్నవి "జపానుతో అమెరికా సంబంధము అంతమగు పరిస్థితి తేర్పడినది" అని వ్రాయుచున్నవి.

అమెరికాయుద్ధనౌకలు

రష్యా—చీనా రోడు

౩౦౦౦ మైళ్లరోడు తయారగుటకు ౨౦౦౦౦౦ మంది కూలీలు

౩ కార్యములకు నిర్బంధ పరివేషణము

౪౦౦౦౦ చీనావారి మరణము

షాంఘాయి డిస ౨౬

గడచిన నాలుగుమాసములనుండి షాంఘాయి యందు శరణాగతులైనవారలలో ౪౦ వేలమంది చీనావారు మరణించిరి వీరందరు చలికాలములో యిచ్చటి కరువుచేతనే దావాపోగా ప్రతిరోజు ౪౪౩ మంది మరణించినవారలలో ౩౭౧ పిల్లలు గలరనియు మిగతవారందరు చలిబాధ కోర్వలేక కష్టపడరని తెలియుచున్నది.

అమెరికా పతాకమునకు అగౌరవము

షాంఘాయి డిస ౨౬

వూహూయందు రెండుసారులు అమెరికా వారి పతాకము అగౌరవపరచబడినటుల వార్తలు గలవు

జపాను సైనికులు వూహూ ఆసుపత్రికి సంబంధించిన యొక యోడనుండి అమెరికా వారి పతాకములాగి నదిలో పారవేసి అమెరికా వారు మునిగిరి.

విషయము తెలియగనే జపాను సేనాధికారి విచారము ప్రకటించెను

జపానువారి ఆజ్ఞ నుల్లంఘించినట్టి సైనికులు విద్యామందిరముపై నుంచిన పతాకము అగౌరవపరచిరి

జపానువారి ఆస్తికి అగ్నిసంస్కారము

౪౨ రు అరబులకు మరణశిక్ష

౧౧ అరబుల మరణము

పరాసు కారికులు ఫ్యాక్టరీ లాక్రమించుకొనుట

టాయోపై జపాను విమానములు

అహింసా ప్రచారకునికి ప్రవాస శిక్షయా?

లాలా హరదయాలును గురించి ఆండ్రూసు అభిప్రాయము

గోలకొండ విశేషరి

మచిలీపట్టణము డిస ౨౬

సి యఫ్ ఆండ్రూస్ గారు విదేశము లందు ప్రవాసశిక్ష ననుభవించుచున్న లాలా హరదయాలు గారిని గురించి ఈక్రిందివిధముగా వ్రాయుచున్నారు —

ఖాదీ పారిశ్రామికసంఘ

యుద్ధనావకు నిప్పు అంటుకొనుట

సెంటుకలాయస డిస ౨౪

విమానముల హడావుడి

సమరతీవ్రత

౧౧౫ సెక్షన్ క్రింద నోటీసు

జర్మనీదేశంలో న్యాయవిచారణ

ఈజిప్టు పరిస్థితులు

మంత్రివర్గ పదచ్యుతి నిర్బంధమా

కాంగ్రెసు పతాకనిషేధము

(గోలకొండ విశేషరి)

బాలికల ఉన్నతపాఠశాల

Printed and Published by G. Ramakrishna Reddy at the ... Power Press Hyderabad, Editor K Balakrishna Reddy